# మనోగతం

శైలజామిత్ర



"శిరీషా!"....

"శిరీ.... నిన్నే... పిలుస్తుంటే వినబడదా?"..

" అబ్బబ్బ... వినబడిందండీ... వస్తున్నా అని కూడా అన్నాను.. వినబడకపోతే... ఇప్పుడు వచ్చేదాన్నా"... చేయి తుడుచుకుంటూ అంది..

"సరే... వినబడడం గూర్చి నువ్వింత ఉపన్యాసం ఇస్తావని తెలిస్తే అసలు వినబడదా అనే మాట వాడేవాడ్ని కాను" అన్నాడు తల పట్టుకుంటూ శ్రీహరి...

"సరే విషయమేంటో చెప్పండి... అసలే... అవతల బోల్డు పనులు వదిలేసి వచ్చా..."

"చెప్తానోయ్ నువ్విలా కూర్చో"... అంటూ చేయిలాగి పక్కనే కూర్చోబెట్టుకున్నాడు..

"ఛ! ఏంటండి...అవతల పిల్లలున్నారు... చూస్తే బాగోదు..అంది చెయ్యి లాక్కుంటూ ఎదురుగా కూర్చొని...

"అబ్బ...ఏంటి చెయ్యి పట్టుకుంటేనే పిల్లలు చూస్తే బాగోదా?ఉదయం నుంచి రాత్రి నిద్రపోయేటంత వరకూ చూసే టీవి ప్రోగ్రామ్స్ చాలు పిల్లలు ఎందుకూ పనికి రాకుండా పోవడానికి...

"మాట అంటే అన్నారుగానీ.. సరైన సమయానికి టీ.విని గుర్తు చేశారు... అందులో నాకిష్టమైన...'లక్ష్మీనివాసం' సీరియల్ వస్తుంది..ఒరేయ్ బాలూ!టీ.వి పెట్టరా"... అంది అసలు విషయం వినకుండానే.."ఖర్మ... ఈ టీ.వి సీరియల్స్‌తో ఈ ఆడవాళ్లు భర్తని,పిల్లల్ని కూడా మర్చిపోతున్నారు... అయినా వాడు వేసే ఒక ముక్క కథకు మధ్యలో వందలకు పైగా అడ్వర్టైజ్‌మెంట్స్‌తో పిల్లలు ఆ సోపే కావాలి..ఆ చాక్‌లెట్ కావాలనే అదనపు ఖర్చు ఒకటి..ఏంటో...ఎవర్నని ఏం ప్రయోజనం... ఆ టీ.విని కనిపెట్టిన మహానుబావుణ్ణి అనాలి".. అంటూ... నడుం వాల్చాడు శ్రీహరి విసుగ్గా...

★ ★ ★

'ఇదిగో కాఫీ... తీసుకోండి. అప్పుడే 7గంటలయ్యింది.. ఇవాళ మీరు ఆఫీసుకు త్వరగా వెళ్లాలి అన్నారు కూడానూ" అంది ముసుగు లాగేస్తూ...శిరీష.

"అది విన్న శ్రీహరి ఒక్క ఉదుటున లేచి... "అమ్మో..అప్పుడే ఏడయ్యిందా.. ఛీ...ఛీ...ఈ టైమ్ ఒకటి ఎవరో తరుముతున్న వారిలా పరుగెడుతూ ఉంటుంది... ఎంచక్కా మనతో పాటూ అదీ నిద్రపోవచ్చుగా".. అంటూ కాఫీని రెండు గుటకల్లో తాగేసి బాత్‌రూమ్‌లోకి పరుగుదీశాడు.

"శిరీషా... నీతో మాట్లాడాలంటే అసలు టైమే ఉండడం లేదు.. నిన్న రాత్రి మాట్లాడదాం అనుకుంటే పదకొండు అయ్యే దాకా సీరియల్స్ చూస్తూనే ఉన్నావు... పోనీ.. ఈ రోజయినా నన్ను మాట్లాడనిస్తావా?" అడిగాడు టిఫిన్ గబగబా తింటూ.. "ఇవాళా... ఏం మరీ అంత అర్జెంటా.. మాటలదేముందండీ మనకున్న నూరేళ్ల జీవితంలో ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు... అదే సీరియల్స్ ఎప్పుడంటే అప్పుడు కుదరవుగా"...అంది మరింత చెట్నీ వడ్డిస్తూ...

"ఏం ఈ మధ్య సీరియల్స్ కూడా రెండో సారి మొదలెడుతున్నారటగా ఆ విషయంలో బెంగేం అక్కరలేదు... సాయంత్రం రెడీగా వుండు. అలా... ఏ బీచ్‌కో.. పార్క్‌కో వెళ్లి మాట్లాడుకుందాం... సరేనా... ఈ సారికి నా మాట కాదనకు..వీలయితేరాత్రి బయటే డిన్నర్ చేద్దాంలే"... అంటూ ఎలాగోలాగ ఒప్పించాడు శ్రీహరి.

★ ★ ★

"రా... ఇలా కూర్చుందాం"..అంటూ ఎవరూ లేని ఏకాంత ప్రదేశంలో కూర్చోబెట్టాడు... శ్రీహరి..పిల్లలకు ఏదయినా కొనుక్కోమని పది రూపాయలు అందిస్తూ..

"చెప్పండి... ఏంటి అంతగా మాట్లాడాలన్నారు..."

"శిరీషా.... మరి... మరి వచ్చే నెల్లో దసరా పండుగ వస్తోందిగా.."

"అవును వస్తోంది... వచ్చే నెల్లో దసరా వస్తుంది... ఆ వచ్చే నెల్లో దీపావళి అన్నీ వస్తున్నాయి.. అయితే ఏంటట?"అంది గట్టిగా...

"అబ్బ శిరీ...నీ కన్నీ వేళాకోళాలే.. నేనిక్కడకు వచ్చింది ఏ నెల్లో ఏ పండుగ వస్తుందోనని తెలుసుకోడానికి కాదు"

"మరెందుకో త్వరగా చెప్పండి"

"ఆ! చెప్తాను.. మీ నాన్న దసరాకు ఏం పిల్చేలా లేడే?"

ముందే గ్రహించిన శిరీష..."ఎందుకటా...ప్రతి పండక్కీ పిలిచి మర్యాదలు చేయడానికి మీరేం కొత్త పెళ్లి కొడుకు కాదుగా... పోయిన ఏడాది మా చెల్లికి పెళ్లి అయ్యింది ఇక దానికేం అక్కర్లేదా...అయినా మీ మగ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు".. అంది పిల్లలకు తెచ్చుకొన్న బూంది పంచిపెడుతూ...

"అంటే..నేను మీ నాన్నకు ముసలివాడిలా కనిపిస్తున్నానా?"

"లేదు... మీరు టీనేజ్ కుర్రాడే...కానీ మా నాన్న ముసలివాడేగా ఎంతని బరువు మోయగలడు?"

"అబ్బో...ఇప్పటికి ఎంత బరువు మోశాడేంటి? అరవై కేజీలున్న నిన్ను నాకు కట్టబెట్టాడే తప్ప...వ్యంగ్యంగా అన్నాడు.

"అయితే పెళ్లయిన నాటి నుంచి నన్ను తప్ప మీకేం మా నాన్న ఇవ్వలేదు అంటారు అంతేగా..."

"అది వేరే చెప్పాలా?"

"సరే... మీరలా అంటే నేను మాత్రం ఏం అనగల్ను...ఇంతకీ ఏమంటారు? దసరాకు మా ఇంటికి వెళ్లాలి అంటారు.. మీకేమేమి ఇవ్వలేదో అది ఇప్పించాలంటారు అంతేగా...

"ముమ్మాటికీ అంతే..

"అలాగయితే ఈ రోజు సాయంత్రం ఇంటికి వెళ్లగానే.. మా వాళ్లకు ఫోను చేస్తాను.. తర్వాత రేపు సాయంత్రం ట్రైన్‌కు వెళదాం..

"వద్దు వద్దు... ఈ నెలాఖరులో మా ఆఫీసులో ఇన్‌స్పెక్షన్ ఉంది.. పండుగ వచ్చే నెలాఖరు కదా.. అందుకని మనం పదో తారీఖున బయలుదేరితే చాలేమో...

"చాలా...ఇంకా పది రోజులు ముందు వెడదామా" కోపాన్ని అణుచుకుంటూ అంది..

(50వ పేజీ చూడండి)



(23వ పేజీ తరువాయి)

శిరీష.

అది గమనించని శ్రీహరి..ఎందుకు లేవోయ్... ఒక్క పది రోజులు ముందు వెడితే సరిపోదూ.. అన్నాడు త్యాగమూర్తి అన్నట్లుగా...

★ ★ ★

"శిరీషా.. శిరీషా..."

"ఏంటండీ"

"ఇదేంటి ఇల్లంతా ఇలా ఖాళీ అయినట్లుగా ఉంది..." అన్నాడు హాలు అంతా ఖాళీగా ఉన్నది గమనించి..


ఖాళీ అవ్వడం ఏంటండి... ఒక మూలగా ఒక బల్ల,కుర్చీ..పాత టవలు..రెండు బంతులూ.. వంటింట్లో ఒక కత్తి పీట..నాల్గు గిన్నెలు...ఒక మడత మంచం...వరండాలో రెండు కుర్చీలు.. గుమ్మం బయటవిరిగిన రెండు పూల కుండీలు.. లేవూ?"... అంది సీరియస్‌గా..

"ఏంటీ...నన్ను చూస్తే వేళాకోళంగా ఉందా?"

"ఇందులో వేళాకోళం ఏముందని? మీరంటూ కష్టపడి.. మన పధ్నాలుగు సంవత్సరాల కాపురంలో కొన్నవి ఇవే మరి"..

"అంటే నన్ను చేతగాని వాడినని చెప్తున్నావా?"

"మరి కాదా! మనకు పెళ్లయి పధ్నాలుగు సంవత్సరాలు గడిచాయి.ఈ మధ్య కాలంలో మీరు నెలకు పదివేల రూపాయలు జీతం తీసుకుంటున్నా... మీరంటూ ఈ ఇంటికి కొని తెచ్చింది ఇవే... ఇక టీ.వి...వి.సి.ఆర్. ఫ్రిజ్...డబుల్ కాట్ మంచాలు..పడక్కుర్చీలు.. నాకంటూ కొన్ని నగలు..పిల్లలకు బ్యాంక్ బ్యాలెన్స్‌లు అన్నీ చేసింది



## స్వార్థం

ఏరు దాటాక తెప్ప తగలేస్తారన్నది పాత సామెతే అయినా నా జీవితంలో ఎప్పటికప్పుడు నాకెదురవుతూనే వుంటుంది. అవసరానికి ప్రతి ఒక్కరూ నా దగ్గర సహాయం అర్థించేవారే. అయితే వాళ్ల సమస్యలు గట్టెక్కాక నన్ను సమస్యల వలయంలోకి నెట్టేసి ఎంచక్కా పోతున్నారు. ఎప్పటికప్పుడు నేను మోసపోకూడదనుకుంటూనే వుంటాను. కాని మోసపోతుంటాను. ప్రపంచమంతా స్వార్థ చింతనతోనే నిండి పోయింది! అంటున్నాడు సునీల్‌శెట్టి. *(మరి తన మాటో)*

మావాళ్లే..పైగా ఇవన్నీ కష్టపడి చెమటోడ్చి సంపాదించి మీరే కొన్నట్లు ఫోజొకటి... నాముందరేమో.. మీ వాళ్లు నాకంటూ ఏమిచ్చారనే ఏడుపొకటి...ఇంకా తెమ్మని,తెమ్మని అంటే వాళ్లకెలా వస్తుంది? అంత మాత్రం మీరు మీ చెల్లెలికి ఏం కొనిచ్చారు?ఇంటికొస్తే వంద రూపాయల చీర కొనాలంటే ఎంతగా ఆలోచించారో గుర్తుందా?పండగ అంటే అందరూ కలిసి ఆనందం పంచుకొనే రోజుగా ఉండాలే తప్ప.. మన ఆనందం ఎదుటివార్ని భయపెట్టేలానో,బాధ పెట్టేలాగో ఉండకూడదు... ఆడ పిల్లల్ని కన్న తల్లిదండ్రులు ఎప్పుడూ ఎదుటివారికి బాకీ పడ్డారనుకుంటే అది పొరపాటు..వారికి మాత్రం ఆనందం ఉండకూడదనుకొనే మీలాంటి వారి ప్రవర్తన..రేపు మీ కూతురి ద్వారా మీరూ అనుభవిస్తారు... అప్పటిదాకా మీకు అర్థం కాదు..ఇక ఆఖరుగా చెబుతున్నా...ఈ దసరాలకు నేను,పిల్లలు పుట్టింటికి వెళ్లడం లేదు..ఇక మీ ఇష్టం"...అంటూ లోపలికి వెళ్లిపోయింది విసురుగా..

శ్రీహరికి హృదయ బరువెక్కిపోయింది. ఏం చెయ్యాలో... ఈ పరిస్థితిని ఎలా దాటాలో అర్థం కావటం లేదు. నిజమే...శిరీష చెప్పినదాంట్లో నిజం లేక పోలేదు. పెళ్లయినప్పటి నుంచి ఇంటికై తనేం చేశాడని?ఏది కావాలన్నా అన్నీ శిరీష ద్వారా తెప్పించుకోవటం తప్ప ప్రతి పండక్కీ ఏం కావాలి అల్లుడూ అంటూ మామయ్యగారు అడగడం..తానో ఖరీదయిన గిఫ్ట్ అడగడం..పాపం అతనేమో అప్పులపాలయి తన సరదా తీర్చడంతోనే ఇన్నాళ్లు గడిచిపోయింది. లేదు ఒక ముందు ఇలా జరగడానికి వీల్లేదు...నాలోని పారసైట్ గుణాన్ని పక్కకు తోసి మనిషిగా నిరూపించుకోవాలి.అనుకుంటూ..ఈ సారి తప్పకుండా అత్తగారింటికి వెళ్లడానికి శ్రీమతిని బలవంతంగా ఒప్పించాడు..అత్తగారికి,మామగారికి బట్టలు కొన్నాడు.దాంతోపాటు మరదలికి తోడల్లుడికి కూడా కొన్నాడు..సంతోషంగా అందరూ అక్కడ చేరారు.


★ ★ ★

రండి అల్లుడు గారూ...రండి..ఇప్పుడే అనుకుంటున్నాం.. పెద్దదాన్ని కూడా పిలవాలని..అంటూ ఆదరించారు అత్తమామలు.

"మీరెలా ఉన్నారండీ? "అడిగాడు శ్రీహరి అత్తమామల్ని ఉద్దేశించి..

"ఏదో నామనా...రోజులు గడిచిపోతున్నాయి"అంది అత్తగారు పార్వతమ్మ మంచి నీళ్లు అందిస్తూ...

భోజనాలు కానిచ్చిన తర్వాత అందరూ ఒక్క చోట చేరారు..తాంబూలాలు



వేసుకుంటూ...న్న అల్లుళ్లకేసి చూస్తూ.."ఇప్పుడు చెప్పండి.. మీకేం కావాలో?..''అడిగారు మర్యాదగా..స్టూలుపై కూర్చొంటూ.మళ్లీ మనసు గిజ గిజలాడినా..తమాయించుకొని..శ్రీహరి "మాకెందుకండీ..ఈ సారి మీరు అడగండి..నేను చేస్తాను''అన్నాడు నవ్వుతూ.

ఆ మాటకు ఉలిక్కిపడి..."ఏం బాబూ..అలా అంటున్నావు? ఏమయినా మాపై కోపమా?'' అడిగాడు భయంగా..

"ఇందులో కోపం ఏముంటుందండీ..శిరీషా! సూట్‌కేస్‌లో అత్తయ్యగారికి,మామగారికి వున్న బట్టలు తెచ్చివ్వు..''అంటూ శిరీష తెచ్చిన బట్టలు చూసి ఆశ్చర్యపోయారు..

"మీరు.. మీకెందుకు బాబూ శ్రమ...''అంటూ కళ్లు తుడుచుకున్నాడు రాఘవయ్య..ఆనందంతో..

"అంతే కాదు..ఈ సారి మీ తరుపున మా మరదలికి,నాతోడల్లుడికి ఈ బట్టలు తెచ్చాం..ఇవి వారికి పెట్టండి''అంటూ అందించాడు శ్రీహరి..

"ఊహించని ఈ పరిణామానికి మాట రాకుండా శిలా ప్రతిమలా ఉండి పోయింది పార్వతమ్మ...మెల్లగా తేరుకొని.."చాలా సంతోషం బాబూ.. మీకెలా కృతజ్ఞతలు తెలపాలో" అనేలోపే శ్రీహరి అడ్డుకొని.."ఆపండి అత్తయ్యగారూ!అంతమాట అనకండి..ఇన్నాళ్లు తెలియక మిమ్మల్ని ఏదో కావాలని..అంటూ అడిగి.. బాధ పెట్టేను..చేతికి మట్టి అంటకుండా అన్నీ సమకూర్చుకోవాలనే తపన తప్ప... అందువల్ల మీరెన్ని అవస్థలు పడుతున్నారో అర్థం చేసుకోలేక పోయాను. అయినా తప్పంతా మాది. అంటే అల్లుళ్లది అంటే ఒప్పుకోను..మీరయినా పిల్లనిచ్చినంత మాత్రాన తల దించుకోనక్కరలేదు.. మేం ఏం అడిగినా అప్పులు చేసి కొనివ్వనవసరం లేదు. పెళ్లి చేశారు. ఇక కష్టమయినా,సుఖమయినా మాకు మేమే అంటూ తెలియజెప్పాలి. సమాజంలో నేటి అల్లుళ్ల దృష్టి మారాలంటే ముందు మీరు మారాలి. ఆడ పిల్లల్ని కనడం అనేది బలహీనత అనే భావం మీలో పోవాలి. అలాగే ఆడపిల్లల్ని మీరు శారీరకంగా బలహీనులు..మానసికంగా ఎదిగినా పసితనంలో తండ్రి,పెళ్లయ్యాక భర్త,భర్త లేకఉంటే కొడుకు నీడలోనే మీ జీవితం అనే మాటలు మానాలి. వారిలో ప్రతి విషయంలోనూ మీరేం తీసిపోరు అనే విషయాన్ని వారికి తెలిపేలా చదివించాలి.వారి కాళ్లమీద వాళ్లు నిలబడేంత వరకూ పెళ్లి ప్రసక్తి తేకూడదు. నేడు తెల్లవారితే పేపర్లలో 'భార్యను



చంపిన కసాయి భర్త',భర్త దురాగతానికి భార్య బలి" అనే వార్తల్లో వున్న వాస్తవం..కేవలం ఆడవారి నిరాశక్తత,కన్నవాళ్ల కట్టుబాట్లు,ఇన్ని చెబుతున్నానని మీరు నన్ను మరోలా భావిస్తే అది నా దురదృష్టం.ఒక్కొసారి వాస్తవాన్ని గ్రహించిన మనిషి తీరు సమయానుకూలంగా స్పందిస్తుంది అనడానికి ఈ రోజు నా మనోగతమే సాక్ష్యం. తప్పయితే క్షమించండి''..అంటూన్న అల్లుడు శిరీష తండ్రి రాఘవయ్య కళ్లకు..జీవితాన్ని కాచి వడబోసి చెబుతున్న శ్రీకృష్ణపరమాత్మలా కనిపించాడు. తోడల్లుడైన ప్రశాంత్ కూడా ఎంతో స్పందించి...శ్రీహరితో ఏకీభవించాడు."నేలకు వంగిపోతున్న ఒక వృక్షం తన వంశాన్ని నిలబెట్టుకోవడానికి తనలోని కొమ్మని మరో చోట నాటాలని అనిపిస్తుంది.. కానీ ఆ వృక్షం ముందే తనలోని కొమ్మ వాడిపోతుంటే భరించలేదు. అదే మా మనసు బాబూ'' అన్నాడు రాఘవయ్య..కన్నీళ్లు తుడుచుకుంటూ..

"మామయ్యా...వృక్షం లేందే కొమ్మ లేదు..కొమ్మే లేకుంటే వృక్షమే ఉండదుగా... ఇక ముందు మానుంచి మీరు రక్షణ కల్పించబడుతుందే తప్ప.. సరి కొత్త భావాలతో మిమ్మల్ని ఆదరిస్తామే తప్ప.. మిమ్మల్ని బాధించము...'' అన్నాడు ప్రశాంత్..ప్రామిస్ చేస్తూ...

"అయితే ఒక్క షరతు..మేం ప్రతి సంవత్సరం దసరా కోసం, దీపావళి కోసం ఎదురు చూడం..ప్రతి పండక్కీ మీరే మా ఇంటికి వచ్చేలా చేసుకుంటా..'' అన్నాడు చలోక్తిగా శ్రీహరి..

"తప్పకుండా..ఇలాంటి పండుగలు జీవితాంతం చేసుకోవాలనే నా తపనంతా..''అంటూ ఒక చేత కూతుళ్లని...మరో చేత్తో అల్లుళ్లని దరికి చేర్చుకొన్నారు రాఘవయ్య,పార్వతమ్మ దంపతులు.

❋

## ఆశ-నిరాశ

అమెరికాలో సెటిలయిపోతానని వెళ్లిన భానుప్రియ ఇండియా వచ్చిన తరువాత రెండు సినిమాల్లోనూ మరో మూడు సీరియల్స్‌లోనూ నటిస్తోంది. భానుప్రియ మంచి నర్తకి. ఈ మధ్య 'లాహిరి లాహిరి లాహిరిలో' సెట్‌లో కలిసినపుడు ఫుల్ లెంక్త్ కేరెక్టర్ 'నర్తకి'గా ఎప్పుడు చేస్తారు? అనడిగాను. ఆ ఆశ నాకూ వుంది. అయితే ధైర్యం చేసి ప్రాజెక్ట్ చేసే నాథుడేడీ? అంటోంది నిరాశలో ఆశను రంగరిస్తూ.

